సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం 21 నవంబర్ 2023 పేజీలు 8


# మనకు కేసీఆర్ ప్రేమబలం ఉంది..

**అందుకే ఏ పనులూ ఆగలేదు.. ఇక మీదట కూడా ఆగవు..**

**భీమ్‌గల్ ప్రాంతానికి ప్యాకేజీ-21 శ్రీరామ రక్ష..**

**కప్పలవాగుకు కాళేశ్వరం నీళ్లు తెచ్చాం..**

**గల్ఫ్ కార్మికులకు కేసీఆర్ బీమా అండ కల్పిస్తాం..**

**తీజ్ భవనం మంజూరు అందుకున్న తొలితండా**

**పెద్దమ్మకాడి తండా..**

**ఆశీర్వదించండి... మళ్లీ సేవకు అంకితమవుతా...**

**- భీమ్‌గల్ మండలం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**ఎన్నికల ప్రచారం..**





నిజామాబాద్, నవంబర్ 20 (సూర్యా న్యూస్)‘ మన మీద ముఖ్యమంత్రి ప్రేమ బలం ఉన్నది. అందుకే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయి. ఇక ముందు కూడా జరుగుతాయ’ని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని సికింద్రాపూర్, సికింద్రాపూర్ తండా, గోన్‌గొప్పుల, గోన్‌గొప్పుల తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తనపై ఉన్న ప్రేమ తన బాల్కొండ నియోజకవర్గానికి ప్రత్యేక బలమన్నారు. మున్ముందు ఇదే ప్రేమతో కేసీఆర్ ద్వారా మరెన్నో అభివృద్ధి పనులు జరగడం ఖాయమన్నారు. ‘కేసీఆర్ ప్రేమ, సహకారం వల్లనే నియోజకవర్గానికి సంబంధించిన ఏ పనులూ ఆగలేదు.. ఇక ముందు కూడా ఆగబోవు..’అని ఆయన స్పష్టం చేశారు. భీమ్‌గల్ ప్రాంతంలో గత పాలకులు సాగునీటి పరంగా అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారన్నారు. తనకంటే ముందు వారు భీమ్‌గల్‌కు తాగునీటి వనరులను సృష్టించడంలో కనీసం ఆలోచనలు కూడా చేయలేకపోయారన్నారు. తాను వచ్చాక భీమ్‌గల్ ప్రాంతం మొత్తానికి శాశ్వతంగా ఉపయోగపడేలా ప్యాకేజీ-21 పథకాన్ని తీసుకొచ్చానన్నారు. కేసీఆర్‌కు భీమ్‌గల్ ప్రాంత సాగునీటి ఇబ్బందులను ప్రత్యేకంగా వివరించామని గుర్తు చేశారు. అందుకే ప్యాకేజీ -21లో అంతకు ముందు ఉన్న డిజైన్‌లో కాలువ ద్వారా నీరు అందించాలని ఉండేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేకంగా విన్నవించడంతో అంచనా వ్యయం పెరిగినా వెనక్కి తగ్గకుండా పైప్‌లైన్ మంజూరు ఇచ్చిన విషయం తెలిసిందే అన్నారు. భీమ్‌గల్ ప్రాంతానికి ఈ ప్యాకేజీ -21 పథకమే శ్రీరామ రక్షఅని పునరుద్ఘాటించారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌ను బినోలా నుంచి సారంగ కాలువ ద్వారా సారంగపూర్‌కుతరలించి అక్కడి నుంచి నిజాంసాగర్ కాలువ ద్వారా మెంట్రాజ్ పల్లి పంప్‌హౌజ్‌కు లించి మెంట్రాజ్‌పల్లి నుంచి పైప్‌లైన్ ద్వారా కప్పలవాగులో కాళేశ్వరం జలాలను పోసి..పారించామని గుర్తు చేశారు. గల్ఫ్ కార్మికులకు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు ఆదుకోని విధంగా రూ. 5లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తామన్నారు. తీజ్ భవనాలను రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గిరిజన తండాలకు బాల్కొండ నియోజకవర్గంలోనే సీఎం కేసీఆర్‌ను విన్నవించి మంజూరు చేయించానన్నారు. రాష్ట్రంలో తీజ్ భవనానికి మంజూరీ అందుకున్న మొట్టమొదటి తండా బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పెద్దమ్మకాడి తండాయేనని చెప్పారు. గోన్‌గొప్పుల, సికింద్రాపూర్ గ్రామాలకు చెక్‌డ్యాంలను నిర్మించి వాగుల వెంట భూములకు శాశ్వతంగా భూగర్భ జలాల భరోసా కల్పించానన్నారు. ఈ రెండు గ్రామాల్లో చెక్ డ్యాంల నిర్మాణం వల్ల బోరుబావులకు ఎండాకాలంలో కూడా పుష్కలంగా నీటి సౌకర్యం ఉంటున్న విషయం ఇక్కడి రైతుల అనుభవంలో ఉందన్నారు. గోన్‌గొప్పుల గ్రామం గత ఎన్నికల్లో తనకు నియోజకవర్గంలోనే రెండవ అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామమని గుర్తు చేశారు. వారందించిన మెజారిటీ ప్రేమను గుర్తుంచుకుంటూ అడిగినవీ, అడగనివీ అన్ని పనులు చేసిపెట్టానన్నారు. రేకులపల్లి,

మిగతా 2వ పేజీ లో...

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పాడైంది కెసిఆర్ వల్లే





**- కేంద్ర రోడ్డు, భవనాల**

**శాఖ మంత్రి నితిన్ గడ్కరి**



కామారెడ్డి, నవంబర్ 20, సూర్య :కళేశ్వరం ప్రాజెక్ట్ పాడైంది కెసిఆర్ వల్లనేననికేంద్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో సోమవారం నిర్వహించిన సకల జనుల విజయసభలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొని ప్రసంగించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి బిజెపి పార్టీ ముందుకు వస్తుందని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి బరిలో ఉన్నారని కాబట్టి కమలం గుర్తుకు ఓటు వేసి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయలేని అన్నారు. అదేవిధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన కొరకు పలు కంపెనీలను నెలకొల్పుతామని నితిన్ గడ్కరి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం ఒక్కటే అభివృద్ధి చెందిందని

## పరాయి వాళ్ళ పెత్తనం మనకెందుకు





**బీజేపీ అభ్యర్థిదన్ పాల్ సూర్యనారాయణ**

నిజామాబాద్, నవంబర్ 20(సూర్య న్యూస్) నిజామాబాదు నగరంలోని 38 వ డివిజన్ లోని అరుంధతి నగర్ కాలోని దుబ్బ నుంచి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నగరం లో %దీ=వా%, కాంగ్రెస్ అభ్యర్తు లు లోకల్ వారు కాదన్నారు నగరం లో అభివృద్ధి శూన్యం అన్నారు పరాయి వాళ్ళ పెత్తనం మనకెందుకు అని ప్రశ్నించారు నగరంలో నేను ఎన్నో సంవత్సరాలనుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ కార్యక్రమాలు చేస్తూ ఎన్నో దేవాలయాల అభివృద్ధి కి సహకరించాను అని అన్నారు కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయి అన్నారు రాష్ట్రంలో అవినీతి తరస్థాయి కి చేరింది అన్నారు కుటుంబ పాలనా పోవాలంటే బీజేపీ కి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుక్కల్లో పలుపంచుకుంటా అన్నారు నగరంలో ఏన్నో సమస్యలు పేరుకుపోయాయి అన్నారు 2014 లో డబుల్ బెడ్ రూమ్ లు అందచేస్తామని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు పేదవారి సమస్యలను ఇక్కడి %ఎతీం% అభ్యర్థి ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు బీజేపీ మేనిఫెస్టో వచ్చాక ప్రజలంతా సంతోషంగా ఉన్నారు ఈ సారి బీజేపీ

మిగతా 2వ పేజీ లో...

### పరాయి వాళ్ళ పెత్తనం మనకెందుకు



అభ్యర్థులని గెలిపిస్తామనే నమ్మకం ప్రజల్లో కల్గింది అన్నారు 10సంవత్సరాల పాలనా లో నిరుద్యోగ సమస్యలు పట్టించుకోలేదని అన్నారు, బీజేపీ ప్రభుత్వం గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెండా ఎగరేస్తుంది అన్నారు కాంగ్రెస్, %ఎతీం% అభ్యర్తులు టూరిస్ట్ నాయకులు అన్నారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గడ్డం రాజు, శ్రీరామ్,కొండా ఆశన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,కరిపే గణేష్, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### కాళేశ్వరం ప్రాజెక్ట్ పాడైంది కెసిఆర్ వల్లే

మిగతా నియోజకవర్గాలలో అభివృద్ధి అంతా శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులను నిర్మించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర సలహాలు పాటించకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఇష్టానుసారంగా ప్రాజెక్టు నిర్మాణం చేసి ప్రాజెక్టును అస్తవ్యస్తం చేశారని కేంద్రమంత్రి అన్నారు. రేపు రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కొలువు తీరనుందని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశలో సాగే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, నియోజకవర్గ భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బోర్గం లో నూడా చైర్మన్ ఇంటింటా ప్రచారము.





నిజామాబాద్ టౌన్ ,నవంబర్ 20 (సూర్యా న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం లోని మోపాల్ మండలం బోర్గం గ్రామం లో నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, మరియు భూమారెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రి నగర్ మరియు ఎస్ సి కాలనీ లలో బి అర్ ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించాలని ఇంటిటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నూడా చైర్మన్ మాట్లాడుతూ కెసిఆర్ చేసినటు వంటి అభివృద్ధి పనులు, చేపట్టిన సంక్షేమ పథకాలు కల్యాణ లక్ష్మి, రైతు బందు, షాదీ ముబారక్, బీసీ బందు, మైనార్టీ బంధు, దళిత బంధు మరియు గ్రామాలలో చెక్ డ్యామ్ లు బ్రిడ్జి లు ఎన్నో అభివృద్ధి పనులు కెసిఆర్ మరియు రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ నాయకత్వం లో రూరల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందినదాని అన్నారు. అలాగే పెన్షన్స్, బీడీ కార్మికులకు పెన్షన్ ల వాటితో ఎంతో అభివృద్ధి చెందిందని కావున మళ్ళీ రూరల్ ఎం ఎల్ ఏ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమం లో మాజీ ఎం పి పి సందగిరి భూమారెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్ర శెకర్ రెడ్డి, గ్రామ బి అర్ ఎస్ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బంటు దాస్, పందరి, శ్రీనివాస్, శేకర్,జి.మల్లారెడ్డి,ఎర్రన్న, శాస్త్రి నగర్ వినయ్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మనకు కేసీఆర్ ప్రేమబలం ఉంది..



బీరప్ప రోడ్లను చేయిస్తానన్నారు.లో లెవల్ కాజ్‌వేను సౌకర్యవంతంగా మార్పు చేయిస్తానన్నారు. ఈ గ్రామాలకు డెబ్బై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ వాళ్లు మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ఇంటింటికి నల్లా పెట్టి బిందెడు నీళ్ల కోసం మహిళలు పడుతన్న తిప్పలను తీర్చి వేశామన్నారు. బీఆరెస్ ప్రభుత్వం వచ్చాకే కరెంటు సమస్యలు తొలిగిపోయాయన్నారు. విపక్షాలు ప్రతి ఇంట్లో ఇద్దరికీ పింఛన్ ఇస్తామని పచ్చి అబద్దాలు ప్రచారం చేసుకుంటున్నాయని విమర్శించారు. వారు పాలిస్తున్న కర్ణాటక, మహారాష్ట్రలో ఇంటికి ఒక్క పించనే దిక్కులేదు.. కానీ ఇక్కడ రెండు పించన్లని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇలా ఎంతో అభివృద్ధి, ఎన్నో కావని అనుకున్న పనులను కూడా చేయించిన కారు గుర్తు పార్టీకి ఓటు వేసి మళ్లీ తనను ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సేవలకు అంకితమై రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. ప్రతీ ఒక్కరికీ పూర్తి రుణమాఫీ అందుతుందని స్పష్టం చేశారు. రెండు గ్రామాల్లో మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. గొల్ల కుర్మలు గొర్రెపిల్లను మంత్రికి బహుకరించారు.

### కార్తీక మాస పూజలు...

పిట్లం,నవంబర్20,(సూర్య మేజర్ న్యూస్) సర్వ మంగళకర మాసం కార్తీకమాసం.అద్వైత సిద్ధికి, అమరత్వ లబ్ధికి అసలైన మాసం కార్తీక మాసం.భక్తజన కోటికి శుభకరం.హరిహరాదులకు ప్రీతకరం కార్తీక మాసం.కార్తీక మాసం సందర్భంగా మండలంలో గల శివాలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి.సోమవారం చేరువుకట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.సోమవారం మహా అన్నప్రసాదదాత ఎన్నవార్ హోన్మండ్లు అని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.



### హొంశాఖ మంత్రికి ఘనంగా సన్మానం

పిట్లం,నవంబర్20,(సూర్య మేజర్ న్యూస్)బాన్సువాడ నియోజకవర్గ స్థాయి"ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనం"లో పాల్గొనడానికి వెళ్తున్న రాష్ట్ర హొంశాఖ మంత్రి మహమూద్ మహమ్మద్ అలీకి పిట్లం మండల కేంద్రంలో శాలువా కప్పి,పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.మంత్రి వెంట ఉన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్ కు కూడా శాలువాతో సన్మానం చేసి,పుష్ప గుచ్చాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# హమాలి అండ్ గుమస్తా వర్కర్స్ సేవలు చాలా ముఖ్యమైనవి...



### అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ..

ఉత్పత్తి పంపిణీ రంగాల్లో పనిచేస్తున్న హమాలి అండ్ గుమస్తా వర్కర్స్ సేవలు చాలా ముఖ్యమైనవి ఆన్నారు. సోమవారం నిజామాబాద్ పట్టణం గంజ్ లో హమాలి సంఘం మరియు గుమస్తా సంఘం సభ్యులతో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ సమావేశమయ్యి ఎన్నికల్లో నాకు మద్దతు తెలిపాలని కోరారుషబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత శ్రమజీవులకు నేడు బతుకు భద్రత లేదని సామాజిక భద్రత లేదనిఅన్నారు.విరి సేవలు గనక నిలిచిపోతే సరుకులు ఎక్కడి అక్కడే ఉండిపోతాయని ప్రజల వద్దకు సరుకులు చేరకపోతే పరిస్థితులు తీవ్ర సంక్షోభంగా మారుతాయి అని అన్నారు.అలాంటి ముఖ్యమైన పాత్ర పోషించే శ్రమజీవులకు కనీస సామాజిక భద్రత కల్పించడంలోకెసిఆర్ ప్రభుత్వాము విఫలమైందన్నారు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 600 రైస్ మిల్లు ,మార్కెట్ ,వ్యవసాయ, ఉత్పత్తుల ఎగుమతి దిగుమతుల్లో పట్టణ ప్రాంతాల్లో దుకాణాలలో సివిల్ సప్లై ఎఫ్సీఐ గోడౌన్ ట్రాన్స్పోర్ట్ మరియు



పరిశ్రమలలో లక్షల మంది హమాలీ మరియు గుమస్తా లు పనిచేస్తున్న వారినిదృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానేవారికి కార్మిక సామాజిక భద్రత చట్టం ఏర్పాటు చేసి వారికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పని భద్రత కల్పించి అర్హులైన ప్రతి హమాలీ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసివివిధ సంస్థల పని చేస్తున్న హమాలీ కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించి విరి న్యాయమైన డిమాండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేరుస్తమన్నరుహమాలి కార్మికులు గుమస్తాలు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని పిలుపునిచ్చారు

## ఓటు వజ్రాయుధం

### కలెక్టర్ చేతులమీదుగా కరపత్రాల ఆవిష్కరణ.



ఆర్మూర్, నవంబర్ 20 (సూర్య న్యూస్) జిల్లా పరిపాలన అధికారి కార్యాలయంలో రాజీవ్ గాంధీ హనుమంతు %అజాం% రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ " ఆధ్వర్యంలో ఓటు ఒక వజ్రాయుధం" కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నవంబర్ 30న ఓటు హక్కును వినియోగించుకొవాలని. ప్రతి మనిషికి ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చేది ఓటు. వజ్రాయుధం లాంటిది ఎవరికి భయపడకుండా తమంతట తాము ఓటు హక్కును వినిగించుకోవాలని . ఎలక్షన్ అధికారులకు సహకరించాలని తెలిపారు.,ఓటు పై అవగాహన కలిపిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పట్వారీ తులసి, కాంతి గంగారెడ్డి, ప్రవీణ్ పవార్, శశిధర్ ,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వినతిపత్రం అందజేత



కామారెడ్డి, నవంబర్ 20, సూర్య :విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుల డిమాండ్ల, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి
వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ చైర్మన్ డాక్టర్ కె వాసుదేవరెడ్డికి వారు వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో పంగ ఈశ్వర్, బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, లక్ష్మణ్ స్వామి, పెంటయ్య, రాజమౌళి, రాజు తదితరులు పాల్గొన్నారు .

## హెూమ్ ఓటింగ్ బృందాల కేటాయింపు

### - జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

కామారెడ్డి, నవంబర్ 20, సూర్య :ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు హెూమ్ ఓటింగ్ బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు కేటాయించామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులుఛిఫంగ్ అర్థుర్ వర్చ్బాయో, జగదీశ్ సమక్షంలో ర్యాండమైజేషన్ పారదర్శకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల్లో 533 మంది 80 సంవత్సరాలు పైబడ్డ వృద్ధులు, దివ్యంగులు ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా జుక్కల్ కు 5, యెల్లారెడ్డి కి 4, కామారెడ్డి నియోజక వర్గానికి 3 బృందాల చొప్పున 12 బృందాలను కేటాయించామని కలెక్టర్ తెలిపారు ఒక్కో బృందంలో ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ సిబ్బంది , ఇద్దరు పోలీసులతో పాటు ఒక విడియోగ్రాఫర్ ఓటింగ్ ప్రక్రియను చిత్రీకరిస్తారని అన్నారు. ఈ బృందాలు మంగళ, బుధవారాలలో తమకు కేటాయించిన నియోజక వర్గాలలో హెూమ్ ఓటింగ్ ప్రక్రియపూర్తి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు రాజారామ్, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులు నిశితంగా పరిశీలించాలి



### - ఎన్నికల వ్యయ పరిశీలకులు పర శివమూర్తి

కామారెడ్డి, నవంబర్ 20, సూర్య : ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులపై మరింత నిశితంగా పరిశీలిస్తూ అకౌంటింగ్ పక్కాగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు పర శివమూర్తి జిల్లా యంత్రాంగానికి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశమందిరంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తో కలిసి ఏం.సి.ఏం.సి., సోషల్ మీడియా, వ్యయ నోడల్ అధికారులతో మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచారాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని, ప్రతి ఖర్చును లెక్కించాలన్నారు. ప్రింట్ అండ్ ఎలక్టానిక్ మీడియా లో వచ్చే ప్రకటనలకు ముందస్తు అనుమతి పొందారా లేదా పరిశీలించాలని,అన్నారు. ప్రధానంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రకటనలను 24 గంటలు నిశితంగా పరిశీలిస్తూ అనుమతులు లేనట్లయితే నోటీసులు ఇచ్చి ఖర్చు బుక్ చేయాలన్నారు. వ్యయ నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ పక్కాగా సాక్ష్యాధారాలతో ఖర్చును షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని, అట్టి వివరాలు అభ్యర్థి ఖర్చు రిజిస్టర్ తో రీ-క్యాన్సిల్ చేసుకోవాలన్నారు.
ఈ సమావేశంలో ఏం.సి.ఏం.సి. కమిటీ సభ్యులు ఇంద్రసేనా రెడ్డి, సతీష్ యాదవ్, శాంతి కుమార్, ప్రవీణ్, నోడల్ అధికారి కిషన్ పాల్గొన్నారు

# సాహిత్యమే మనిషిని మహెూన్నతునిగా నిలపెడుతుంది..





### ప్రముఖకథారచయిత:పెద్దింటి అశోక్ కుమార్..

కంటేశ్వర్ నవంబర్ 20 ( సూర్య న్యూస్ )బహుముఖాలుగా విభిన్నప్రక్రియలతో సాగుతున్న సాహిత్యసృజనయే మనిషికి మహెూన్నతునిగా తీర్చిదిద్దుతుందని , సమాజ చైతన్యానికి సాహిత్యమే దిక్సుచి అని ప్రముఖ కథారచయిత, సినిమా మాటల,కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక కళ్యాణమండపంలో మం'దారం సాహిత్య సమాఖ్య,కీ,శే దారం శ్రీధర్ రావు స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మం'దారం కథలపోటి -2023 బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం దారం గంగాధర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సభకు ముఖ్యాతిథిగా వచ్చేసిన అశోక్ కుమార్ మాట్లాడుతూ, తన కుమారుడు కీ.శే.దారం శ్రీధర్ రావు సంస్మరణలో జాతీయస్థాయి కథలపోటీలు పెట్టి బహుమతుల ప్రదానసభను ,దారం గంగాధర్ నిర్వహించడం,దానిని సాహిత్యసభగ మలచడం గొప్ప విషయమన్నారు. వ్యక్తిదుఃఖం స్వార్థమైతే రచయితల దుఃఖం సాహిత్యమౌతదనీ, సమాజాన్ని మార్చగల శక్తి సాహిత్యానికే ఉన్నదన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన దారం కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ రచయిత్రి డా.అమృతలత దారం కథాసాహిత్య సేవలను కొనియాడారు. మరొక వాషిష్ట అతిథి నేటినిజం సాహిత్యపత్రిక సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతూ జాతీయస్థాయి కథల పోటీలను నిర్వహించి నిజామాబాద్ కీర్తిని దారం గంగాధర్ పెంచినారని అభినందించారు. ప్రముఖ కవి చందన్ రావు అధ్యక్షత వహించిన ఈ సభలో దారం గంగాధర్ రాసిన కథల సంపుటి "తిత్లీ"ని, తొగర్ల సురేశ్ రచించిన కోనేరు పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించి రచయితలను అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా డా.వి.త్రివేణి, డా.కాసర్ల నరేశ్ రావు, పెందోట వేంకటేశ్వర్లు, డా.యం.సాయిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కథాపోటీల విజేతలకు నగదు బహీమతి శాలువా సర్టిఫికెటు మెమొంటోలతో ఘనంగా సత్కరించి. అతిథులనూ సన్మానించారు.

## అనతి కాలంలోనే అధిక ఘనత

### సాధించిన నారాయణ విద్యార్థులు..



కంటేశ్వర్ నవంబర్ 20 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ పాఠశాలలోని 6 నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులు నారాయణ యాజమాన్యం నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి %జీజుజు% అడ్వాన్స్ మరియు %జీజుజు% మెయిన్స్ పరీక్షల్లో తమ పరిమాణా స్థాయిని మామూలు విద్యార్థి స్థాయి నుండి %జు1 -జు%2 మరియు %జు%5 లకు పెంచుకొని తమ సత్తాను చాటుకున్నారు.ఇంతటి గొప్ప విజయాన్ని నారాయణ సంస్థల %ూ+వీ% శివాజీ పాటిల్ మరియు %జూ% నరేష్ విద్యార్థులకు అభినందన పత్రాలు అందిస్తూ వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఏడి.శ్రీనివాస్ మరియు సాఫ్ట్ స్కిల్ నందిని ముందుండి నిర్వహించారు. ఇదంతా నారాయణ సంస్థలుని ప్రత్యేక శిక్షణ వల్లనే సాధ్యమైందని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ ఆనందాన్ని వెల్లబుచ్చడం విశేషం.

## బిఆర్ఎస్ పార్టీకి షాక్



కామారెడ్డి, నవంబర్ 20, సూర్య :ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట మండలం అచ్చయ్యపల్లి గ్రామ సర్పంచ్ శైలజ - దివాకర్, ఉప సర్పంచ్ కట్ట అనంతి, బంజారా గ్రామ సర్పంచ్ అరుణ - లింబ్య నాయక్ , బంజారా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మన్సింగ్ నాయక్, లింగంపల్లి గ్రామ సర్పంచ్ కుమార్ లు బిఆర్ఎస్ పార్టీని వదిలి ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రామారెడ్డి మండల ఇసన్నపల్లి కాలభైరవ స్వామి గుడి చైర్మన్ బెజుగం సంతోష్, గాంధారి సొసైటీ డైరెక్టర్ తడ్వాయి సంతోష్, మొండి సడక్ సర్పంచ్ కృష్ణగౌడ్ లు కూడా మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే అభ్యర్థి మదన్ మోహన్ కు నియోజకవర్గంలో ఆదరణ పెరుగుతుందని మదన్ మోహన్ గెలవడం ఖాయమని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## 37 , 38వ డివిజన్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల

### ప్రచారానికి బ్రహ్మ రథం పట్టిన మహిళలు..

### ప్రతి ఇంటి నుండి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు...

### బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల కి మద్దతు తెలిపిన 37 మరియు 38వ డివిజన్ ప్రజలు..





నిజామాబాద్,నవంబర్ 20( సూర్య న్యూస్):బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ బిగాల గారు 37 మరియు 38వ డివిజన్ లలో అంబేద్కర్ కాలనీ,సంజీవయ్య కాలనీ,అరుంధతి నగర్,ఆదర్శ్ నగర్ లలో కాలన ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.లిఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.నిజామాబాద్ నగర అభివృద్ధి మీ ముంగిట ఉంది. ప్రతి డివిజన్ లో సిసి రోడ్లు, బిటి రోడ్లు డ్రైనేజి లు నిర్మాణం చేసాము.ప్రజలకు ట్రాఫిక్ కష్టాలను తీర్చడానికి %=ఖదీ% నిర్మాణం చేసాము.యువత కి ఉపాధి కోసం నిజామాబాద్ నగరం లో ఐటి హబ్ నిర్మాణం చేసి స్థానిక యువతకి ఉపాదిని కల్పించాము.నగర ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణం లో సేద తీరడానికి మినీ ట్యాంక్ బండ్ అద్భుతంగా నిర్మించాము.మరణించిన వ్యక్తి ని గౌరవం గా సాగనంపేందుకు ఆధునిక సదుపాయాలతో వైకుంఠదామలు నిర్మించాము.మరోసారి దీవిస్తే ఇస్తే ప్రతి ఇంటికి ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్లు ఇస్తాము.ప్రతి ఇంటికి 24 గం.లకు మంచి నీరు ఇస్తాము.నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందలన్న,మరింత మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలన్న కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ ,37వ డివిజన్ కార్పొరేటర్ కాంపల్లి ఉమారని ముత్యాలు, ప్యాట సంతోష్,నరేష్ యాదవ్,కో అప్షన్ సభ్యులు దారం సాయిలు, నాయకులు షఫీ,రాజేష్,ప్రవీణ్,ఇబ్రహీం,కన్నా రాము తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి






### మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్లు

నిజామాబాద్, నవంబర్ 20 (సూర్య న్యూస్) ఎన్నికలలో పోలింగ్ అతి కీలకమైనందున ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించబడేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. సాధారణ పరిశీలకులు గౌతమ్ సింగ్, సుబ్రా చక్రవతి, లలిత్ నారాయణ్ సింగ్ సందు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరు సెగ్మెంట్ల పరిధిలో 500 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, మొదటి విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను పూర్తయ్యిందని అన్నారు. ర్యాండమైజెషన్ జాబితాను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 7.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకే మాక్ పోల్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఒకవేళ ఏజెంట్లు ఎవరూ హాజరు కాని పక్షంలో 15 నిమిషాలు వేచి చుసిన మీదట మైక్రో అబ్జర్వర్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈ.వి.ఎం లు పనిచేయకపోతే, వాటి స్థానంలో వేరే ఈ.వి.ఎం లను ఎలా అమరుస్తున్నారు అన్నది పరిశీలన చేయాలన్నారు. అయితే ఈ.వి.ఎంలు పనిచేయని సందర్భాల్లో తక్షణమే వాటిని మార్చకూడదని, ఈ.సి.ఐ.ఎల్ ఇంజినీర్లు పరిశీలించిన మీదటే వేరే ఈ.వి.ఎం లను వినియోగించాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో స్వయంగా పాల్గొనకూడదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ల దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి పార్టీ తరఫున ఇద్దరు ఏజెంట్లను నియమించనుండగా, పోలింగ్ కేంద్రాల్లో ఒక్కరిని మాత్రమే అనుమతించాలని అన్నారు. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఐదు గంటల లోపు పోలింగ్ కేంద్రం లోనికి వచ్చిన ఓటర్లు ఇంకను మిగిలి ఉంటే, వారిని వరుసక్రమంలో నిలబెట్టి చివరి నుండి ముందు వరుసలో ఉన్న ఓటరు వరకు క్రమ సంఖ్య చీటీలు అందించి పోలింగ్ జరిపించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాలన్నింటినీ మైక్రో అబ్జర్వర్లు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కాగా, పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సూక్ష్మ పరిశీలకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ మేరకు రెండవ విడత శిక్షణ కేంద్రాల వద్ద, అలాగే రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను మైక్రో అబ్జర్వర్లు ఈ మేరకు ఆకళింపు చేసుకున్నారు అనేది తెలుసుకునేందుకు వీలుగా జనరల్ అబ్జర్వర్లు వారికి పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావు, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో భారీ సంఖ్యలో చేరికలు

బాల్కొండ కాంసెస్సీ ,నవంబర్ 20(సూర్య న్యూస్)భీంగల్ మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ జావీద్ అహ్మద్, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ రహిం, మౌలానా, అజ్గర్ హుస్సేన్, ఫహీం మరో 30 మంది ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు., ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిగాల సోదరీమణులు వాణి ,రాణి





ఇందూరు, నవంబర్ 20 (సూర్య న్యూస్)లిగంగస్థాన్ పృథ్వీ వసంత్ ప్రెస్టీజ్ పార్క్ అపార్ట్మెంట్ మరియు అశోక టౌన్షిప్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సోదరీమణులు వాణి ,రాణి .బిబి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం వారి సోదరీమణులు వాణి , రాణి పృథ్వీ అపార్ట్మెంట్ మరియు అశోక టౌన్షిప్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.లిలికారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

లిఈ కార్యక్రమంలో జగత్ రెడ్డి ,కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డి ,అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి ,క్రిష్ణ రెడ్డి ,బలుసు వెంకటేష్ , విజయ్ ,అమర్ , చామకూర విశాలిని రెడ్డి , గరిపల్లి చంద్రబాగా , బిగాల జయ,బిగాల గౌతమి,కవిత ,విజేత ,సౌమ్య ,సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన గణేష్ బిగాల సతీమణ లత బిగాల ..





ఇందూరు ,నవంబర్ (సూర్య న్యూస్)లిఖలీల్ వాడిలోని వెంకట సాయి అపార్ట్మెంట్, కే.సి.పి మరియు నీల కంటేశ్వర అపార్ట్మెంట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే గణేష్ బిగాల సతీమణ లత బిగాల లిబి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం సతీమణి శ లత బిగాల ఖలీల్ వాడిలోని వెంకట సాయి అపార్ట్మెంట్, కే.సి.పి మరియు నీల కంటేశ్వర అపార్ట్మెంట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బాల్కొండ నియోజకవర్గంలో వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



బాల్కొండ నవంబర్ 20(సూర్య న్యూస్ )కేసీఆర్ జనరంజక పాలన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి లో భాగస్వామ్యం కావడానికి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీల.నాయకులు,కార్యకర్తలు ..వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..
వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరినవారు..ఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ ,బిజెపి నుండి రమేష్ నాయక్ (కాంగ్రెస్),మంగ్య నాయక్, శివకుమార్ నాయక్,రాజేష్ నాయక్,భీమా నాయక్,మోహన్ నాయక్,హరీష్,తిరుపతి(బిజెపి),గంగాధర్,శ్రీనివాస్, కె.గంగాధర్ తదితరులు చేరిక..బడా భీంగల్ గ్రామం నుండి గౌడ సంఘం సభ్యులు మరియు యువజన సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక.వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామం కాంగ్రెస్ నుండి రిక్క రాజన్న,బన్న రంజిత్ మరియు గుట్ట వడ్డెర కాలనీ ప్రభాకర్ కాంగ్రెస్ నుండి మరియు కార్యకర్తలు చేరిక.ధర్మోరా గ్రామం నుండి బిజెపి రాష్ట్ర ఎస్టి మోర్చా సభ్యులు మరియు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు దేగాం రాజేశ్వర్,యేలేటి మహిపాల్ మరియు ఆబ్కా ధర్మయ్య కాంగ్రెస్ నుండి చేరిక.ముప్కాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నుండి మైనారిటీ సీనియర్ నాయకులు మూకీద్ మరియు కార్యకర్తలు పార్టీలో చేరిక..ఏకగ్రీవం తీర్మానం
బాల్కొండ నియోజకవర్గ భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామ గూండ్ల సంఘం సభ్యులు అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసి ముక్త కంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు.ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మాణం చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

## సుభాష్ అన్న సమక్షంలో దోమకొండ రెడ్డి సంఘం సభ్యులు కేసీఆర్ కు మద్దతు

బీబీపేట్ (సూర్య ) సోమవారం నాడు దోమకొండ మండల కేంద్రానికి చెందిన రెడ్డి సంఘం రెడ్డి-1, సంఘం సంఘం-2 వారు సుభాషన్న సమక్షంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి భారీ మెజారిటీకై మద్దతు తెలుపుతూ, ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీబీపేట్ మండలాధ్యక్షుడు చెల్లాపురం వెంకట్ గౌడ్, బీబీపేట్ మండల వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి గారు, పీఏసి స్ చైర్మన్ పన్యాల నాగరాజు రెడ్డి ,మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదుగారి అశోక్ గౌడ్ , టి నారాయణ రెడ్డి గార్లు మరియు దోమకొండ ప్రజా ప్రతినిదులు , సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి



## అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ...

నిజామాబాద్, నవంబర్ 20 (సూర్య న్యూస్)నిజామాబాద్ పట్టణంలోని వినాయక నగర్ మరియు మాలపల్లి. పీల స్కూల్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించిన నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ గారు నిజామాబాద్ పట్టణంలో అభివృద్ధి చేస్తామని కేసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందినిజామాబాద్ పట్టణానికి ఒక మహిళ డిగ్రీ కాలేజీ తేలేదు. మహిళల కోసం మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన అని చెప్పే కవిత తండ్రి సీఎం అయిన మహిళ కాలేజీ ఎందుకు తేలేకపోయిందిఎందరో నిరుపేదలు ఇండ్లు లేక రోడ్లపై జీవనం సాగిస్తున్నారు కానీ కేసీఆర్ 150 గదులతో పెద్ద గడీని కట్టుకుండు..పదేళ్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చారు.. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వండి..కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాంపదేళ్లుగా ఈ ప్రాంతానికి ఏమీ చేయని బీఆరెస్.. ఇప్పుడు మిమ్మల్ని ఓట్లు అడగడానికి వస్తున్నారు. అందుకే కారు గుర్తును బొందపెట్టాలి.. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలి.
కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతోపాటు తులం బంగారం అందిస్తాం.కేసీఆర్ కు పదేళ్ల అవకాశం ఇచ్చారు.. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వండి.అభివృద్ధి అంటే ఏందో నిజామాబాద్ ప్రజలకు చూపిస్తా డివైడర్లు కట్టి లైట్లు పెట్టిస్తే అభివృద్ధి కాదు ఇమాత్రం పని ప్రతి గ్రామంలో ఒక వార్డు మెంబర్ కూడా చేసుకుంటాడు.కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ గారు ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు అందిస్తాం.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు చేయుత.10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా ఉచిత వైద్యం అందిస్తా.200 యూనిట్లు కరెంటు ఉచితం

## గ్రామగ్రామాన బీఆర్ఎస్ ప్రచారం....

## - మండలంలో విస్తృతంగా పర్యటన.

## - ఏటు చూసిన గులాబీమయం.సంవత్సరంలోగా నాగమడుగు పూర్తి.

## - చేరికలతో పెరుగుతున్న మద్దతు.

పిట్లం,నవంబర్20,(సూర్య మేజర్ న్యూస్) బీ ఆర్ఎస్ ప్రచారం అలుపెరగకుండా సాగుతున్నది.సోమవారం మండల పరిధిలోని సిద్దాపూర్,చిల్లర్గి,నాగంపల్లి,పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ షిండే ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అభివృద్ధితో పాటు,మ్యానిఫెస్టో గురించి వివరిస్తుండగా ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుంది అని అన్నారు.అలాగే భారాసా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి అన్నారు.ఇంకోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ



మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఆయా గ్రామాల్లో మహిళలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంపిపి కవిత విజయ్,మండల అధ్యక్షుడు వాసరి రమేష్,జెడ్పీటిసి సభ్యుడు అరికెల శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపిపి లక్ష్మారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి,నాయకులు అన్నారం వెంకట్ రాంరెడ్డి,రజినీకాంత్ రెడ్డి,జగదీష్, నర్సగౌడ్,బాబు సింగ్, మంచి శశిధర్,రవిచంద్ర,వేణు మాధవ్ రెడ్డి,గోపాల్ రావ్,హన్మంతు రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్లు,ఎంపిటిసిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీ రావులపల్లి గ్రామంలో

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం



సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి మాచారెడ్డి మండలంలోని లక్ష్మీ రావులపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సతీ సమేతంగా స్రవంతి బ్రహ్మానంద రెడ్డి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ప్రతి ఒక పథకం గురించి అలాగే ఆరు గ్యారెంటీలను గడపగడపకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల మహిళా అధ్యక్షురాలు అంకం సిద్ధవ్వ గ్రామ శాఖ అధ్యక్షులు దేవయ్య తోకల లక్ష్మీ నర్సు రాజు భూమయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ మూడోసారి

## అధికారంలోకి రావడం ఖాయం



బికనూర్ నవంబర్ 20 సూర్య న్యూస్బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జుకంటి మోహన్ రెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని బస్వాపూర్ లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలగౌడ్, సముద్రాల రాజు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే...

# రెండు లక్షల ఉద్యోగాలు...

### 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి

### బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ప్రజలు నమ్మరు రెండు ఒకటే.

### -కబ్జా కోరు ఎమ్మెల్యేకు చరమగీతం పాడాల్సిన సమయం ఓటర్లదే...

### కబ్జాల,కమిషన్ల ఎమ్మెల్యే ఓడిపోవడం ఖాయం..

### ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున వినయ్ రెడ్డికి ఘన స్వాగతం..

### రాంపూర్ గ్రామంలో గుర్రం స్వారీ చేస్తూ ఎన్నికల ప్రచారం చేసిన పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి..

నిజామాబాద్, నవంబర్20 (సూర్య న్యూస్)

శాసనసభ ఎన్నికల ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మాక్లూర్ మండలంలోని కృష్ణానగర్,గంగరమంద,రాంపూర్,గద్వాల క్యాంప్,రామస్వామి క్యాంప్,చిన్నాపూర్, అడవి మామిడిపల్లి, రామచంద్ర పల్లిలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల ప్రజలు మంగళహారలతో, డప్పు చప్పుట్లతో , పూల వర్షంలతో తమ దైన శైలితో ఘన స్వాగతం పలికారు. రాంపూర్ గ్రామం గ్రామంలో గుర్రం స్వారీ చేస్తూ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని... ఆర్మూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగుల కోసం రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేస్తామని, దరఖాస్తులకు ఎటువంటి రుసుము చెల్లించవద్దని అన్నారు. అలాగే ప్రతి ఇంటికి 200 యూనిట్ల కు ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని తెలిపారు. 2014 నుండి 2023 వరకు 9 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, ఆర్మూర్ నియోజకవర్గాన్ని భూముల పేరుతో దోచుకున్నాడని విమర్శించారు. పేదల భూములను కబ్జా చేస్తూ, ఎవరైనా ఎదిరిస్తే వారిపై



కేసులు పెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం జరిగిందని అన్నారు. ఇటువంటి ఎమ్మెల్యేకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని ఓటర్లలతో అన్నారు. ప్రతి ఒక్క ఓటరు మీకు మంచి అవకాశం వచ్చింది మీ ఓటుతో బి ఆర్ఎస్, బిజెపి అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేయాలని అన్నారు. ఇప్పటికే ఆర్మూర్ ఎమ్మెల్యేకు ఓడిపోతానని భయంతో ప్రతి గ్రామంలో రైస్ కుక్కర్, చీరలు, బంగారం పంపిణీ చేస్తున్ననని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు మోసపోవద్దని కబ్జాకోర్ ఎమ్మెల్యేను పంపించే సమయం వచ్చిందని ఆయన అన్నారు. నందిపేట్,నుండి మాక్లూర్, మండలంలో దాస్ నగర్ వరకు ఎన్నో ఊళ్లను కబ్జా చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు క్యారెంటీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల 2500 రూపాయలు, 500 కి గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు.

గృహలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయలు, స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు.

రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా 15000 రైతులకు, కౌలు రైతులకు ఇస్తామని, అలాగే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000, అలాగే వరి పంటకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు,

చేయూత పథకం కింద 57 సంవత్సరాలు నిండిన, అర్హత ఉన్న వృద్ధులు అందరికీ నెలవారి పింఛన్ 4000 రూపాయలు ఇస్తామని, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కింద పది లక్షల రూపాయలు ఇస్తామని, ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే ఎక్కడైనా ఏ హాస్పిటల్ అయినా వెళ్లొచ్చని అన్నారు.

యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం రాగానే 60 రోజుల్లోనే అమలు చేస్తుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డేగ పోశెట్టి,దయాకర్ రావు, రవి ప్రకాష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,కార్యకర్తలు,,మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ పై "తోట". పట్టు సాధించేనా..?

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 20(సూర్య మేజర్ న్యూస్). మారుమూల ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గం లో రోజురోజుకు రాజకీయ సమీకరణలు మారిపోతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రధాన పార్టీలు చకచకా పావులు కదుపుతున్నాయి. ఆయా పార్టీలు, ప్రత్యర్థి పార్టీ నేతలు, కార్యకర్తలను పార్టీలో చేర్చుకుంటూ బలాన్ని పెంచుకుంటున్నాయి. విదేశాల నుంచి వచ్చి, నియోజకవర్గంలో కాంగ్రెస్ను బలోపేతం చేసి టిక్కెట్ సాధించుకున్న తోట లక్ష్మీకాంతరావు ఈ ఎన్నికల్లో పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హనుమంత్ షిండే రెండుసార్లు జుక్కల్ ఎమ్మెల్యే గెలిచారు. అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి తరపున కూడా ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రెండుసార్లు గెలిచిన షిండే ఈ ఎన్నికల్లో గెలిచి, హాట్రిక్ సాధించాలని ఆరాటపడుతున్నారు. నియోజకవర్గంలో భరాసకు ఎదురులేదని ఆయన భావిస్తున్నప్పటికీ, పరిస్థితులు వేరుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బిజెపి నుంచి పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అరుణ తారకు నియోజకవర్గంలో గుర్తింపు ఉన్నప్పటికీ, ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోవచ్చునని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బారసాల మధ్య తీవ్ర పోటీ నెలకొందని వారు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా జుక్కల్ కాంగ్రెస్ టికెట్ ఆ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గంగారంను కాదని తోట లక్ష్మీకాంతరావుకు కేటాయించారు. టికెట్ రాక మనస్థాపానికి గురైన గంగారం, నామినేషన్ దాఖలు చేసి పార్టీ అధిష్టానం సంప్రదింపులు, బుజ్జగింపులతో ఉపసంహరించుకున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన వర్గం లక్ష్మి కాంతారావు కు ఎంత మేరకు మద్దతు ఇస్తుందో వేచి చూడాల్సిందే. జుక్కల్ కాంగ్రెస్ టికెట్ లభించిన లక్ష్మీకాంత్ రావు విదేశాల నుంచి వచ్చి రాజకీయ అరంగ్రేటం చేశారు. వెనుకబడి నియోజకవర్గం అయినా జుక్కల్ పై దృష్టి సారించారు. కాంగ్రెస్ టికెట్ ఖరారు చేసిన చేయకున్నా, ప్రజలు కష్టసుఖాలు తెలుసుకోవాలని ప్రజల్లోకి వెళ్లారు. పార్టీని బలోపేతం దిశగా చర్యలు చేపట్టి, సఫలి కృతులయ్యారు. భరాసా ప్రభుత్వ విధానాలను ఎండగొడుతూ, ప్రజలకు చేరువయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం ఆయనకే టిక్కెట్టు ఇవ్వడంతో ప్రచారంలో దూకుడు పెంచారు. జుక్కలపై పట్టు సాధించి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని, తనదైన శైలిలోముందుకు సాగుతున్నారు.

గెలుపు ఖాయం......

ప్రచారంలో దూసుకుపోతున్న జుక్కర్ కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావుతో సూర్య ప్రతినిధితో ముచ్చటించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టాలని ప్రజలు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రచారాల్లో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అన్నారు. ఇతర పార్టీల నుంచి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, జుక్కల్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. భరాసా హాయంలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు. నిరుపేదలు పక్కా ఇల్లు లేక గుడిసెల్లో నివసిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కూడా లేదన్నారు. కాంగ్రెస్తోతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పార్టీ మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు అద్భుతంగా ఉన్నాయని, ప్రజలు ఆకర్షితులవుతున్నారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజకవర్గ సమస్యల ను పరిష్కరించి ప్రజల జీవితంలోకి వెలుగులు తీసుకొస్తాం అన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఏనుగు రవీందర్ రెడ్డి.



రుద్రూర్ సూర్య న్యూస్ నవంబర్ 20 : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు విశ్వసిస్తున్నారని బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలోని బొప్పాపూర్, రాయకూర్, రాయకూర్ క్యాంప్, రుద్రూర్ గ్రామాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అన్ని గుర్తు చేశారు . సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు విశ్వసిస్తున్నారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు . సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అయిన రాజీవ్ ఆరోగ్య భీమా 10 లక్షల రూపాయలు, నెలవారి పింఛన్లు 4000 రూపాయలు, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు, 500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలు, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 రూపాయలు, రైతు భరోసా పతియేట 15 వేల రూపాయలు, విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ పథకాలపై వారు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్, రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూరి చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్, కిసాన్ కేత అధ్యక్షులు అదప సాయిలు, కర్క అశోక్, పార్వతి ప్రవీణ్, ఇందూర్ కార్తిక్, ఇందూర్ కిరణ్, వడ్ల నరేష్, రజాక్, వివిధ మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం

### ఇంటి నిర్మాణం కోసం దాచిన 8 లక్షలు భుగ్గి పాలు..

గాంధారి (సూర్య ): ఏడాదంత కాయకష్టం చేసి కొత్తగా ఇల్లు కట్టుకుందాం అనుకున్న కలలు భుగ్గి పాలయ్యాయి. ఒక్కసారిగా అగ్ని ప్రమాదం జరగడంతో ఇంట్లో దాచిన 8 లక్షల నగదు, 6 తులాల బంగారం,50 తులాల వెండి సామాగ్రి పూర్తిగా అగ్నిని అహుతి ఐయ్యాయి. వివరాల్లోకి వెళితే.. గాంధారి మండలం తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం అగ్ని ప్రమాదంలో పూరి గుడిసె పూర్తిగా కాలి భూడిద అయ్యింది. గ్రామానికి చెందిన ఒద్దుల నడ్పి గంగారాం తన స్వంత స్థలంలో పూరి గుడిసె నిర్మించుకొని కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం ఆకస్మాతుగా నివాసపు గుడిసెలో మంటలు చెలరేగి క్షణాలలో మొత్తం గుడిసె కాలి బూడిదఐయ్యింది. ఇటీవల పండిన పంట అమ్మితే వచ్చిన 2 లక్షలకు తోడు ఈ సంవత్సరం కొత్తగా ఇల్లు కట్టుకుందాం అనుకోని బాకీ తెచ్చిన 6 లక్షల రూపాయలు గుడిసెలోనే దాచిపెట్టారు కుటుంబ సభ్యులు.. ఇంట్లో మరో 6 తులాల బంగారం,50 తులాల వెండి సామాగ్రి, నిత్యావసర సరకులు,సామాగ్రి మొత్తం అగ్ని కి అహుతి అయ్యాయి. మొత్తం కాలిపోవడంతో కుటుంబం మొత్తం రోడ్డున పడ్డారు.

**బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం**

నివాసపు పూరి గుడిసె అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో విషయం తెలిసిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద పది వేల రూపాయలు అందించారు. ఎమ్మెల్యే తో మాట్లాడి బాధితులకు అండగా ఉంటామని గాంధారి సర్పంచ్ సంజీవ్ యాదవ్, ఎంపీపీ రాదా బలరాం నాయక్,బీఆర్ఎస్ అధ్యక్షుడు శివాజీ రావు భరోసా కల్పించారు. రెవిన్యూ, పోలీస్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతా





## ........ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 20 (సూర్య మేజర్ న్యూస్)బాన్సువాడలో అవినీతి అరాచక పాలనను అంతమొందించడానికి ప్రజల సహకారం ఉండాలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని బొప్పాపూర్ సిద్దాపూర్, రాయకుర్ క్యాంప్, రాయకుర్, సులేమాన్ ఫారం, చిక్కడపల్లి, రానంపల్లి తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు ఆయనకు మంగళహారతులు, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రచార సభలలో ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కార్యకర్తలు నియోజకవర్గంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులు చేయాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి బహుమతిగా ఇద్దామన్నారు. తెలంగాణను బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి కెసిఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలు రాగానే ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను నమ్మించి మోసం చేయడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిట్టా అన్నారు. గ్రామాలలో అధికార పార్టీ నాయకుల అరాచకాలు ప్రజలపై ఎక్కువ కావడంతో ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు 2500, గ్యాస్ సిలిండర్ 500, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు పండించిన వరి పంటకు 500 బోనస్ ధర కల్పిస్తూ కౌలు రైతులకు 12000, ఆసరా పెన్షన్లు నాలుగువేల రూపాయలు, ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షలు, ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు, అందిస్తామన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన చేతు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వర్ని మండలంలోని గుంటూరు క్యాంప్, చిలుక తండా, గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి, ఎలమంచిలి శ్రీనివాసరావు, ప్రతాప్ సింగ్,వర్ని మండల అధ్యక్షుడు సురేష్ బాబా,,అరుణ్, బుజ్జి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువరాజును అధికారం నుండి దించే భాధ్యత కామారెడ్డి ప్రజలదే - బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 20, సూర్య :యువరాజును అధికారం నుండి దించే భాధ్యత కామారెడ్డి ప్రజలదేనని బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. సోమవారం బీబీపేట మండలం తుజాల్పూర్ గ్రామంలో వెంకట రమణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాబోయే ముఖ్యమంత్రులం అనుకునే కేటీఆర్ , రేవంత్ రెడ్డిలను పల్లెల్లో ప్రచారానికి రప్పించిన ఘనత కామారెడ్డి ప్రజలది అని, నామినేషన్ వేస్తే గెలుస్తాం అనుకున్న వాళ్ళు ఇవ్వాళ డిపాజిట్ కోసం పోటీ పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర అధ్యక్షులను ఓడించి చరిత్రలో నిలిచిపోతుంది కామారెడ్డి నియోజకవర్గం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బీజేపీ అభిమానులు పాల్గొన్నారు.

## బోధన్ లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే యువశక్తి సభను విజయవంతం చేయండి




ఎడపల్లి, నవంబర్ 20(సూర్య న్యూస్)బోధన్ పట్టణ భాజపా కార్యాలయంలో భాజపా నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బోధన్ నియోజక వర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని,..అ సమస్యలపై ఎప్పుడైనా అటు కాంగ్రెస్ పార్టీ నాయకులైన ఇటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ రోజైన అసెంబ్లీ లో మాట్లాడిన దాఖలాలు లేవని.... కనీసం ప్రచారంలో కూడా వారి మ్యానిఫెస్టో లో గురించి తప్ప ఏ ఒక్క సమస్య పై మాట్లాడుతాలేరని.... మరియు భాజపా మేనిఫెస్టో లో ఇచ్చిన అంశాలపై వివరణ ఇచ్చి నిజాంషుగర్ ఫ్యాక్టరీ తిరిగి తెరిపించి ఇథనల్ కర్మగారంగా తీర్చిదిద్ది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.అదేవిధంగా రవి గార్డెన్ లో రేపు యువశక్తి సంకల్ప సభ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మపురి అరవింద్ పాల్గొనున్నారని తెలిపారు. ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎడపల్లి మండలంలో విలేకరులకు భోజనాలు ఏర్పాటు చేశామని చెప్పి పెద్దకర్మ బోజనాలకు పంపించడం ఎంతో అవమానకరమని ఇలా చేసిన నాయకులు విలేకరులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని చెప్పారు....

## రాజకీయ పదవుల కొరకు మత కల్లోలాలు లేపారు

### .. పోచారం శ్రీనివాస్‌రెడ్డి





బాన్సువాడ టౌన్, నవంబర్ 20(సూర్య మేజర్‌న్యూస్): రాజకీయ పదవుల కొరకు కొంతమంది మత కల్లోలాలు లేపారని బాన్సువాడ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణ సమీపంలోని సోమేశ్వరం చౌరస్తాలో " బాన్సువాడ నియోజకవర్గ స్థాయి మైనారిటీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించగా ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హోంమంత్రి మహమూద్ అలీ, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, డీసీసీబీ ఛైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పోచారం సురేంధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున విచ్చేసిన ముస్లిం సోదరులకు, సోదరీమణులకు నా హదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గత 75 సంవత్సరాలలో దేశాన్ని ఎక్కువ కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ. దేశంలో నివసిస్తున్న హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు అందరూ సోదరులు, సోదరీమణులు. అంతా కుటుంబ సభ్యులం. రాజకీయాలు, పదవుల కోసం కొంతమంది మత కల్లోహాలు లేపారన్నారు. 1991 లో మర్రి చెన్నారెడ్డి ని ముఖ్యమంత్రి గద్దె దింపడానికి మతః కల్లోలు చేశారు కాంగ్రెస్ నాయకులు. హిందూ- ముస్లింల మధ్య గొడవలు పెట్టారు. వందలమంది ప్రాణాలు కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అధికార దాహం కోసం సామాన్య ప్రజలు ఎందుకు బలవ్వాలని ప్రశ్నించారు. డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి పీఠం ఎక్కుతానని రేవంత్ రెడ్డి కలలు కంటున్నాడు. ఎలా ముఖ్యమంత్రి అవుతావు రేవంత్ ? ఈరోజు ఇక్కడకు పదివేల మంది మైనారిటీ సోదరులు వచ్చారు. రాష్ట్రంలో ముస్లిం సోదర సోదరీమణులు బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలపడానికి నిర్ణయం తీసుకున్నారు. తమకు మంచి చేసే ప్రభుత్వం ఏదో తెలుసు అన్నారు. రేవంత్ నువ్వు ముఖ్యమంత్రి కాదు ఎమ్మెల్యగా కూడా గెలవలేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నెలకో ముఖ్యమంత్రి అవుతారు. రేవంత్ రెడ్డి తరువాత ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, భట్టి విక్రమార్క ఇలా నెలకు ఒకరు ముఖ్యమంత్రి అవుతారు. రాష్ట్రం ఆగం అవుతుంది. వాళ్ళు ముఖ్యమంత్రి కుర్చీ కోసం కొట్లాటనే సరిపోతుంది. ప్రజల అవసరాలను పట్టించుకోరు. కేసీఆర్ గత పదేళ్ళుగా ముఖ్యమంత్రి గా ఉన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాలలో దేశంలో నెంబర్ వన్ గా ఉన్నారు. ఎక్కడ మతకల్లోలు లేవు, కర్ఫ్యూ, 144 సెక్షన్ లేదు. అంతా శాంతియుతంగా ఉన్నది. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నాను. అవసరమైనన్ని నిధులు మంజూరు చేస్తున్నాను అని తెలిపారు. నిధులు నా కుటుంబ సభ్యులకు ఇస్తున్నా, బయటికి కాదు. నియోజకవర్గంలో మజీద్ లు, దర్గాలు, ఈద్గాలు, స్మశానాల ప్రహారి గోడల నిర్మాణానికి రూ. 40 కోట్ల నిధులు ఇచ్చాను.

బాన్సువాడ నియోజకవర్గానికి మంజూరైన 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళలో 2,500 ఇండ్లు ముస్లిం మైనారిటీ లకు కెటాయించాను. పేద ముస్లింలు తక్కువ ఖర్చుతో ఫంక్షన్లు చేసుకోవడానికి షాదీఖానాల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశానని, నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి చొప్పున మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ఏర్పాటు చేయించాను. రెండు ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీలు, ఒక ఉర్దూ మీడియం డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయించాను. నా స్వగ్రామం, పోచారం నివాసంలో దర్గా ఉన్నది. మేము మైనారిటీ సోదరులతో కలిసి కుటుంబ సభ్యులుగా ఉంటాం. సమాజంలో మంచి చెడు రెండు ఉంటాయి. మంచి చేసే వాళ్ళని అల్లా ఎల్లవేళలా రక్షిస్తాడని పేర్కొన్నారు. నేను తప్పు చేశానని మీ మనసుకు అనిపిస్తే శిక్షించండి, మంచి చేశానని అనిపిస్తే నవంబర్ 30 న మీ ఓటుతో ఆశీర్వదించాలని పోచారం శ్రీనివాస్‌రెడ్డి మైనార్టీలను కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోపు నెరవేరుస్తాం





### భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 సాయం కాంగ్రెస్ పార్టీ

### రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్

### ప్రచారంలో భారీ ఎత్తున పాల్గొన్న ప్రజలు

### భీంగల్ మండలం గోన్ గొప్పుల, సికింద్రాపూర్, బాబాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం.

బాల్కొండ ఆర్ సి నవంబర్ 20(సూర్య న్యూస్ ) భీంగల్ మండలం గోన్ గొప్పుల, సికింద్రాపూర్, బాబాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో అవినీతి అరాచక పాలనను కొనసాగించి ప్రజాధనాన్ని లూటీ చేశారని అన్నారు.వందల కోట్ల రూపాయలు ప్రజల దగ్గర నుంచి దోచుకున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు చీరలు హెల్మెట్లు ఇచ్చి ప్రజలను యువతను మభ్య పెట్టాలని చూస్తున్నారని తెలిపారు.తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో డబుల్ బెడ్ రూమ్లు కొత్త రేషన్ కార్డులు కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని తెలిపారు.ప్రజలను మోసం చేసిన ప్రశాంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి ఒకే కాంట్రాక్టర్ ను పెట్టుకొని వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోపు నెరవేరుస్తామని తెలిపారు.

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు.రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి పదిహేను వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు.

భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 సాయం అందిస్తామని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.పింఛను 4000 రూపాయలకు పెంచుతామని ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.పసుపు పంటకు 12000 నుండి 15వేల వరకు మద్దతు ధర కల్పిస్తామని తెలిపారు.ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు.యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డులు అందిస్తామని ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు ఉత్కం నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా ...





### ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి మోహన్ రెడ్డి...

నిజామాబాద్ ,నవంబర్ 20 (సూర్య న్యూస్) ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బోధన్ బిజెపి అభ్యర్థి మోహన్ రెడ్డి ప్రచారం లో అన్నారు.సోమవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెంజల్ మండలంలో దుపల్లి గ్రామంలో ప్రచారాన్ని ప్రారంభించిన బోధన్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డి మోహన్ రెడ్డి బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది..అలాగే బిజెపికి ఓటు వేస్తె లాభం ఏంటో తెలియజేసారు,మన బోధన్ లో బిజెపిని గెలిపియాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి,అడ్లూరి శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి ,శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసులేటి గోపి కృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్,బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్,దుపల్లి సర్పంచ్ సాయరెడ్డి,రెంజల్ మండల అధ్యక్షులు గోపి కృష్ణ,వైస్ ఎంపీపీ యోగేష్,ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీను,మరియు సీనియర్ నాయకులు,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జ లు,కార్యకర్తలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు